# దేవుడు అద్భుతాలు చేశాడా?

బైబిలు ప్రకారం, మానవ జాతి చరిత్రలో, కొన్ని ప్రత్యేకమైన సమయాల్లో దేవుడు అద్భుతాలు చేశాడు. మనం నేరుగా సూచింపబడిన ఒక ప్రశ్నను ఆలోచిద్దాం: "క్రైస్తవ్యం యొక్క అద్భుతాలు సంభవించాయా?" ఈ ప్రశ్నను ఆలోచిస్తూ, అద్భుతాల కొరకైన సాక్ష్యము ఆధారపడదగిందనడానికి తన సొంత అనుభవానికి వ్యతిరేకంగా తాను తూచాలని డేవిడ్ హ్యూమ్ తీర్మానించుకున్నాడు.

## తప్పు ఉండనగునా?

సాక్ష్యంలో తప్పుగాని మోసంగాని ఉండనగునా? అద్భుతాలయందలి విశ్వాసం సాక్ష్యాన్ని నిరాకరించడం కంటే సులభంగా ఉంటుందా? కొన్ని సందర్భాలలో ఎడ్విన్ ఎ. బర్ట్ ప్రకారం "అది స్థాపించడానికి చేసే ప్రయత్నాల కంటెను తప్పే బహు అద్భుతంగా ఉంటుంది."

మితిమించి సందేహించడం ఎంత న్యాయం కాదో ప్రతిదాన్ని నమ్మడం కూడా అంతే న్యాయం కాదు. స్వతంత్రులు పరపక్ష ద్వేషులు కానివారు, మర్యాదస్థులు, యథార్థవంతులైన పలువురు సాక్షులు ఉండియున్నట్టయితే, మరియు బాగుగా ఎరుకైన స్థలాల్లో ఆ సంఘటన సంభవించినట్టయితే, యివి ఆధారపడదగిన నియమాలుగా అంగీకారములై ఉంటాయి.

## యేసు యొక్క పునరుత్థానాన్ని గూర్చి ఆలోచించు

యేసు యొక్క గాయపరచబడిన దేహం తిరిగి జీవించిదంటే, అప్పుడు మన పునరుత్థానానికి నిరీక్షణ ఉంది, మరియు తక్కిన బైబిలు అద్భుతాలు నమ్మడం సులభమౌతుంది. యేసు దేహము లేపబడకపోయినట్లయితే, మన నిరీక్షణ వ్యర్థము, యింకా ఏ అద్భుతమైనా ఆలోచింపదగింది కాదు. అందునుబట్టి, ఆ ఒక్క అద్భుతం మీదనే క్రైస్తవ్యం నిలుస్తుంది లేక పడిపోతుంది.

పునరుత్థానం పట్ల యివ్వబడిన సాక్ష్యం సంగతి ఏమి? తమ సొంత కండ్లతో పునరుత్థానుడైన క్రీస్తును చూచినట్టు అయిదు వందల కంటె ఎక్కువమంది సాక్ష్యమిచ్చారు (1 కొరింథీ. 15:6). సువార్త రచనలు పరస్పర విరుద్ధాలు కాకపోయినా, వాటిమధ్య గోచరించే వ్యత్యాసాలు రచనలో స్వాతంత్ర్యమున్నట్టు రుజువు చేస్తాయి. స్వస్థ బుద్ధిగల, వివేచనగల మనుష్యులు పునరుత్థానం కలుగబోతుందంటే నమ్మలేదు. వారు తొలిగా విన్నప్పుడు సహితం వారు నమ్మలేదు. కొందరైతే, పునరుత్థానుడైన క్రీస్తును తాకి చూచిన

తరువాత కూడా నమ్మనందుకు “వారి అవిశ్వాసము నిమిత్తమును హృదయ కాఠిన్యము నిమిత్తమును” గద్దింపబడ్డారు (మార్కు 16:14). పునరుత్థానం పట్ల హ్యూమ్ ఎలా పరపక్ష ద్వేషిగా ఉన్నాడో ఈ మనుష్యులు కూడా అలాగే ఉన్నారు. వారు నమ్మేలా చేయబడవలసివచ్చింది, వారి శాశ్వత క్షేమం పునరుత్థానం మీద ఆధారపడియుందని వారు గ్రహించిన తరువాత, ఆయన మృతులలోనుండి లేచిన మీదట ఆయనతో కూడా అన్నపానములు పుచ్చుకున్నట్టు వారు తమ జీవితాల ద్వారా సాక్ష్యమియ్య నిష్టపడ్డారు.

అలాటి ప్రవర్తనను “యథార్థత” అనే పదంతో తప్ప మరేదియు వర్ణించలేదు. నవీన అనుభవవాది లేక ప్రయోగవాది ఎంత విమర్శ చేయగలడో వారు అంత విమర్శతోనే పరీక్షించారు. వారు ప్రయోగాత్మకమైన పద్ధతిని అనుసరించారు. సమాధి లోపలి భాగం పరీక్షింపబడింది. “నారబట్టలు పడియుండుటయు, ఆయన తల రుమాలు … వేరుగా ఒక చోట చుట్టిపెట్టి యుండుటయు” పరిశోధింపబడింది. సాక్షులు ప్రశ్నించబడ్డారు. జీవవాక్యాన్ని వారు తమ చేతులతో తాకి చూచారు!

## నకిలీ అద్భుతాలు సాటికానేరవు

క్రైస్తవ్యం యొక్క ఉత్కృష్టమైన అద్భుతంతో నకిలీ మతాల అద్భుతాలు సాటికానేరవు. పునరుత్థానానికి గల రుజువులు ఇస్లాము యొక్క లేక బౌద్ధ మతం యొక్క ఏ అద్భుతం కంటెను ఎక్కువైయున్నాయి. సంతోషములేని, వాస్తవమైన, చట్టపరమైన రుజువులో చరిత్ర సంభవంగా మన ప్రభువు యొక్క పునరుత్థానం బహు శ్రేష్ఠంగా నిజ నిరూపణ చేయబడింది.